www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 15?7 | గురువారం | 03, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

- రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- మెదక్, నిజామాబాద్ నేతలకు కేసీఆర్ సూచన




గజ్వేల్,ఏప్రిల్2(వార్త వేదిక సూర్య): భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న

మిగతా 2లో..

## మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




హైదరాబాద్,ఏప్రిల్ 2(వార్త వేదిక సూర్య): మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అక్కడ అనేకులను ఖాళీ చేయించిన ప్రభుత్వం తాజాగా మూసీ పరిసరాల్లో నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. మూసీ పరిసరాల్లో ప్రణాళికా రహిత నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జేఎండీ, డీటీసీపీ, జీహెచ్ఎంసీ చీఫ్ ఎ÷-లానర్, హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ కమిటీలో

మిగతా 2లో..

## ఇంటర్ కాలేజీలకు జూన్ 1 వరకు సెలవులు

- సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు: బోర్డు




హైదరాబాద్,ఏప్రిల్2(వార్త వేదిక సూర్య): తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల

మిగతా 2లో..




## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు
- ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు

హైదరాబాద్,ఏప్రిల్2(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై

మిగతా 2లో..

## ఎర్ర కోటపై జెండా ఎగురవేస్తాం..
# రిజర్వేషన్లు సాధించుకుంటాం..

- జన గణనలో కుల గణనతో రిజర్వేషన్ల పెంపు
- కమండల్ ప్రతినిధి నరేంద్ర మోదీ
- రిజర్వేషన్ల పెంపు తీర్మానంతో దేశానికి దిక్సూచిగా తెలంగాణ
- బీసీ గర్జన సభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ఢిల్లీ,ఏపి్రల్2(వార్త వేదిక సూర్య): రిజర్వేషన్లు పెంచాలనే బలహీన వర్గాల కోరిక అసంబద్ధమైన కోరిక కాదు... ధర్మబద్ధమైన కోరిక.. ఆ కోరిక నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం ముందుకు రావాలి.. అలా రాకుంటే ఎర్ర కోటపై జెండా ఎగురవేసి తామే రిజర్వేషన్లను సాధించుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులను తొమ్మిది షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో నిర్వహించిన బీసీల పోరు గర్జన సభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మండు టెండల్లో, గడ్డకట్టే చలిలో దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర స్ఫూర్తి, ఆ సమయంలో ఆయన ఇచ్చిన హామీ మేరకే తాము బలహీన వర్గాలకు రిజర్వేషన్లను పెంచుతూ తీర్మానం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలన్నా.. స్థానిక సంస్థల్లో ఇప్పుడున్న రిజర్వేషన్లు కొనసాగాలన్నా జన గణనలో కుల గణన జరగాల్సిందేనని సీఎం అన్నారు. ఎప్పుడు అధికారంలోకి వచ్చినా జన గణనలో కుల గణన



చేపడతామని కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన గుర్తు చేశారు. జన గణనలో కుల గణన చేర్చి దాని ఆధారంగా విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఆయన మాటను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణలో 2023, డిసెంబరు 7న తాము అధికారం చేపట్టిన వంద రోజులు తిరగకముందే బలహీనవర్గాల లెక్కలు తేల్చేందుకు శాసనసభలో తీర్మానం చేశామని, ఏడాది తిరగకముందే కుల గణన పూర్తి చేసి 2024 ఫిబ్రవరి 4న ఆ వివరాలను శాసనసభలో పెట్టామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకే ఫిబ్రవరి

మిగతా 2లో..



## సల్మాన్‌ఖాన్ సరే.. రేవంత్‌కు ఏ శిక్ష వేస్తారు?

- జింకలను హతమారుస్తున్న రేవంత్‌కు ఎన్ని శిక్షలు వేయాలి?
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్


ఢిల్లీ,ఏపి్రల్2(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ, నియంతృత్వ పాలనతో రియల్ ఎస్టేట్ మాఫియాను ప్రోత్స హిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంకుశ వైఖరిపై బిఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కలిసి, రాష్ట్ర ప్రభుత్వ అరాచక పాలన,

మిగతా 2లో..

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

- ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఆదేశాలు

హైదరాబాద్,ఏప్రిల్2(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే..




ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటివరకు

మిగతా 2లో..

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(వార్త వేదిక సూర్య): ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసేందుకు తలపెట్టిన ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకరించింది. భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు రావడంపై జిల్లా వాసుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన



అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పరిగణలోకి తీసుకుంది. పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించింది.

మిగతా 2లో..

## బీసీ సభకు రాహుల్ రాలేదేం?

- బీసీ రిజర్వేషన్ల పెంపును కోల్డ్ స్టోరేజీకి పంపే స్క్రీన్ ప్లే
- బీజేపీని కాపాడేందుకే రేవంత్ డైవర్షన్ డ్రామా
- బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీకి అఖిలపక్షం తీసుకెళ్లకుండా కుట్ర
- బీసీ సంఘాల సమావేశానికి ఖర్గే- రాహుల్ గాంధీ రాలేదు.. ఇది బీసీలను అవమానించడమే
- రాహుల్ గాంధీకి తెలంగాణతో పేగుబంధం లేదు.. ఉన్నది ఎన్నికల బంధం
- మై హోం పైకి బుల్డోజర్లు పంపే దమ్ముందా?
- పేదల ఇండ్లపైకి, మూగజీవాలపైకి పంపే బుల్డోజర్లు పెద్దలపైకి ఎందుకు పంపించలేదు?
- ముఖ్యమంత్రి తీరుపై ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, ఏపి్రల్2(వార్త వేదిక సూర్య): అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లులను కోల్డ్ స్టోరేజీకి పంపేందుకు రేవంత్ రెడ్డి సర్కారు పకడ్బందీ స్క్రీన్ ప్లే రచించిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల మండిపడ్డారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజ ర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ చేసిన తీర్మానాలను తెరమరుగు

మిగతా 2లో..

## మరో 15 రోజుల్లో ఎస్.ఎల్.బి.సి
# సహాయక చర్యలు పూర్తి

- పగలు, రాత్రి తేడాలేకుండా సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం
- రెండున్నర ఏళ్లలో ఈ కాలువ ద్వారా రైతులకు సాగునీరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



శ్రీశైలం, ఏపి్రల్2(వార్త వేదిక సూర్య): శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్.ఎల్.బి.సి) టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించి మరో 10 -15 రోజులలో సహాయక చర్యలు పూర్తవుతాయని, నల్గొండ - ఖమ్మం జిల్లాలను సస్య శ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర ఏళ్ళలో అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎస్ .ఎల్. బి. సి టన్నెల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించిన అనంతరం శ్రీశైలంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని, మరో 105 -110 మీటర్ల మేర తవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాయి, బంకమన్ను కారణంగా అడ్డంకి ఏర్పడింది.

గడచిన 40 రోజులుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు, రాత్రి అధికారుల పర్యవేక్షణలో పని చేశారు. ప్రస్తుతం 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

మిగతా 2లో..



## చట్ట సవరణ ఎవరికీ
# వ్యతిరేకం కాదు

- లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్2(వార్త వేదిక సూర్య): వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం

మిగతా 2లో..

## మరో 15 రోజుల్లో ఎస్.ఎల్.బి.సి
# సహాయక చర్యలు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

టన్నెల్‌లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుం, ఇతర వస్తువులు అతుక్కు పోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్ట సాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పక్కా సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేశాం. కలెక్టర్, ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, విపత్తు నిర్వహణాధికారి, ఎస్పీ తదితరులు అన్ని వేళల అందుబాటులో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఈ సంఘటనలో ఇంతవరకు ఇరువురి మృతదేహాలు లభ్యమ య్యాయి. మిగిలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో టన్నెల తవ్వకం సంద ర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపడతాం. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆలోచనలతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఇందిరమ్మ పథకం హయాంలోనే సాగునీటిని అందిస్తాం

ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నారు. ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలగిస్తున్నారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినం దున గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోంది. ఏది ఏమైనా ఈ సంఘటనలో ప్రాణ నష్టం జరగడం దురదృష్ట కరమని మంత్రి పొంగులేటి విచారం వ్యక్తం చేశారు. ఇలా ఉండగా పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి సతీ సమేతంగా శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు– చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులుగా ఉన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. 50 నుంచి 100 మీటర్ల వరకు కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. మాస్టర్ ప్లాన్ ఖరారయ్యే వరకు, కమిటీ– క్లియర్ చేసేంత వరకు ఏవిధమైన కొత్త అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వం ఆదేశించింది. మూసీకి 100 మీటర్ల వరకు ప్రభుత్వ పనులు చేపట్టాలన్నా ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసింది.

## ఇంటర్ కాలేజీలకు జూన్ 1 వరకు సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతు లను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపిం చారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యాన వనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం, పౌర టర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ , ఇతర మౌళిక వసతులను అభివృద్ధి చేయాలని తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఏఐఎఫ్ డైరెక్టర్ లేఖ రాసింది. మరోవైపు.. వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు అడ్డంకులు తొలగిపోయిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు ఉండకూడదనే నిబంధన రద్దయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (హెచ్ఏఐఎల్)ను నిర్వహిస్తున్న జీఎంఆర్ సంస్థతో ఒప్పందం అనంతరం ఈ నిర్ణయం జరిగిందని పేర్కొన్నది.

# ఎర్ర కోటపై జెండా ఎగురవేస్తాం.. రిజర్వేషన్లు సాధించుకుంటాం..

(మొదటి పేజీ తరువాయి)

నాలుగును సోషల్ జస్టిస్ డే గా ప్రకటించామన్నారు. కొలువుల కోసమే తెలంగాణ ఉద్యమం సాగిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేయమని గల్లీ నుంచి ఢిల్లీ వరకు యువత పోరాడితే నాటి దుర్మార్గ పాలకుడు ఏ మాత్రం పట్టించుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. ఎంత కొట్లాడినా.. ఎందరు మరణించినా నాటి పాలకుల చెవులకు ఎక్కలేదని, ఆ సమయంలో పాదయాత్ర చేస్తూ తండ్రీకొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టమని తాను చెప్పిన మాటను విశ్వసించి దానిని చేసి చూపించారని సీఎం అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి చిత్తశుద్ధిని చాటుకున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించారు.

### బీసీల రిజర్వేషన్ల పెంపునకు బీజేపీ వ్యతిరేకం

బలహీన వర్గాల రిజర్వేషన్ల పెంపునకు వాళ్లు (బీజేపీ నేతలు) విధానపరంగా వ్యతిరేకులని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల్ కమిషన్ నియమిస్తే.. వీపీ సింగ్ మండల్ కమిషన్ దుమ్ము దులిపి ముందుకు తెచ్చారని సీఎం గుర్తు చేశారు. మండల్ కమిషన్‌పై బీజేపీ కుట్ర చేసి కమండల్ యాత్ర మొదలుపెట్టిందని, ఆ కమండల్ యాత్ర ప్రతినిధే నరేంద్ర మోదీ అని సీఎం విమర్శించారు. ఇందిరాగాంధీ దళిత, ఆదివాసీ వర్గాలకు చెందిన వారు కాకపోయినా ఆ వర్గాలకు అమ్మలా వ్యవహరించి.. రిజర్వేషన్లు, ఇళ్లు, భూస్వాముల దగ్గర ఉన్న వేల ఎకరాలు గుంజుకొని ఆ వర్గాలకు అందజేసిందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

అలా చేయబట్టే నేటికీ దళితులు, ఆదివాసీలు ఇళ్లలో ఇందిరమ్మ ఫొటోలు ఉన్నాయని సీఎం తెలిపారు. బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి బీజేపీ వ్యతిరేకమని, ఆ వర్గాల లెక్కలు తేల్చాల్సి వస్తుందనే 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేపట్టడం లేదని సీఎం మండిపడ్డారు. రాహుల్ గాంధీ కుల గణన చేయాలని డిమాండ్ చేయడంతో 2025 వచ్చినా జన గణన చేయకుండా వాయిదా వేస్తున్నారని సీఎం ఆరోపించారు. బలహీన వర్గాలకు రాహుల్ గాంధీకి ఇచ్చిన మాటను తమ ప్రభుత్వం తెలంగాణలో నిలబెట్టుకుందన్నారు.

దామాషా ప్రకారం నిధులు, నియామకాలు ఉండాల్సిందేనని, అందుకే తాము తెలంగాణలో కుల గణన చేపట్టి బీసీల లెక్క తేల్చామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యా, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లోనూ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, పరిపాలనలోనూ బీసీలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో బీసీలకు విద్యా, ఉద్యోగాలు, చట్ట సభల్లో రిజర్వేషన్ల పెంపునకు శాసనసభలో తీర్మానాలు ప్రవేశపెట్టి అన్ని రాజకీయ పక్షాలను ఏకం చేసి ఏకగ్రీవ తీర్మానం చేశామని సీఎం గుర్తు చేశారు. కుల గణన చేపట్టి రిజర్వేషన్ల పెంపు తీర్మానాలు చేసి దేశానికే తెలంగాణ ఓ దిక్సూచిగా నిలిచిందని సీఎం అన్నారు.

తెలంగాణలో తాము రిజర్వేషన్లు పెంచితే కేంద్ర ప్రభుత్వానికి, మోదీకి వచ్చిన ఇబ్బంది ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ కులగణన చేపట్టలేదని సీఎం విమర్శించారు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచుకుంటామని మేం కోరితే ఎందుకు ఒప్పుకోవడం లేదో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు.

### హస్తినకు వచ్చాం... ఇక రాం

కురుక్షేత్ర సంగ్రామానికి ముందు అయిదు ఊళ్ల కోసం కృష్ణుడు రాయబారానికి వచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయినను పోయి రావలె హస్తినకు అనే రీతిలోనే తాము హస్తినకు వచ్చామని... తెలంగాణలో ఆమోదించిన తీర్మానాలను పార్లమెంట్‌లో ఆమోదిస్తే 10 లక్షల మందితో సభ పెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సన్మానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా గుండె చప్పుడు పంచుకోవాలని, మా అభిప్రాయాలు వినాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

మాపై ఆధిపత్యం చలాయించాలనుకున్న నిజాంలకు, గడీల దొరలకు ఏమైందో తెలుసుకోవాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి సూచించారు. బుక్కెడు బువ్వ పెట్టినా, మంచినీళ్లు ఇచ్చినా మర్చిపోని బలహీన వర్గాలను మీరెందుకు పట్టించుకోరని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. చట్టసభల్లో మెజారిటీ లేకపోయినా ట్రిపుల్ తలాక్, 370 రద్దు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశ ప్రజలపై రుద్దారని సీఎం విమర్శించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు సమర్థించిన తీర్మానాలకు ఎందుకు అనుకూలంగా ఉండరని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

బీసీల రిజర్వేషన్ల పెంపుపై జంతర్‌మంతర్లో 15-16 పార్టీలు ఏకమై మద్దతు ప్రకటించినప్పుడు మీరెందుకు స్పందించరని బీజేపీ నేతలను సీఎం ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీసీల కోసం ప్రాణం ఇస్తామంటున్నారని, ఆయన ప్రాణం తమకు వద్దు.. వందేళ్లు ఆయన జీవించాలని... రిజర్వేషన్లు పెంచితే చాలునని సీఎం తెలిపారు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచుకునేందుకు తాము ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరామని, గుజరాత్ ,ఇతర రాష్ట్రాల్లో పెంపున అడగలేదని సీఎం అన్నారు.

తాము గుజరాత్‌లో కుంట భూమి అడగడం లేదని, ఉద్యోగాలు ఇవ్వమనడం లేదని, తెలంగాణలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చే నష్టమేమిటో చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, పదవులకు రిజర్వేషన్లు అడిగితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు స్పందించరని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్ల పెంపు అనే ధర్మమైన డిమాండ్ కోసం తాము హస్తినకు వచ్చామని... ఇకపై ఢిల్లీకి రామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.

ఒకనాడు ధర్మ యుద్ధ సభ పెట్టాలని మంద కృష్ణ మాదిగకు సూచిం చానని... అలా చేసి ఆయన విజయం సాధించారని.. పరేడ్ గ్రౌండ్‌లో బీసీలు ధర్మయుద్ధ సభ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ రిజర్వేషన్లు ఆమోదించకపోతే గద్దె దిగాలి.. లేకుంటే గల్లీలో ఆ పార్టీ గద్దెలను కూల్చాల్సిందేనని సీఎం అన్నారు.

నరేంద్రమోదీ ప్రభుత్వం బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచక పోతే ఎర్రకోటపై జెండా ఎగురవేసి రిజర్వేషన్లు సాధిస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సభలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తదితరులు ప్రసంగించారు.

## బీసీ సభకు రాహుల్ రాలేదేం?

(మొదటి పేజీ తరువాయి)

చేయడమే ప్రభుత్వ ప్రయత్నమన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని కాపాడేందుకే సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ డ్రామాకు తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బుధవారం హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లా డారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తానని అసెంబ్లీ, కౌన్సిల్ సాక్షిగా హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బుధవారం బీసీ సంఘాలు నిర్వహించిన సమావేశానికి హాజరై అఖిలపక్షం అంశాన్ని డైవర్ట్ చేశారని తెలిపారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తే తనకు అన్నివిధాల అండగా నిలుస్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇరుకున పడుతుందన్నదే రేవంత్ రెడ్డి భయ మన్నారు.

అఖిలపక్ష పార్టీల నాయకులు రిజర్వేషన్ల పెంపుపై కేంద్రాన్ని నిలదీస్తే కేంద్రం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని.. మోదీ సర్కారు బీసీ రిజర్వేషన్ల పెంపునకు సానుకూల నిర్ణయం తీసుకోదు కాబట్టే ఆ పార్టీకి రాజకీయంగా ఇబ్బంది కలుగకూడదనే రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లే అంశాన్ని పక్కకు పెట్టాని తెలిపారు. బీసీ సంఘాలతో సమావేశం తర్వాత కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చా మని బయటకు వచ్చి చెప్పుకోవాలన్నదే రేవంత్ ప్రయత్న మన్నారు. ఇది బీసీలను నమ్మించి నట్టేట ముంచడమేనని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ను తెలంగాణ సమాజం, బీసీలు గమనిస్తూనే ఉన్నారని హెచ్చరించారు.

తెలంగాణ ప్రజల ఓట్లే తప్ప ఇక్కడి వాళ్ల పాట్లు తమకు పట్టవని కాంగ్రెస్ అగ్రనాయకత్వం పదే పదే నిరూపించుకుంటు ఉదన్నారు. ఢిల్లీలో బీసీ సంఘాల మీటింగ్‌కు కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరవు తారని ప్రచారం చేసుకున్నారని గుర్తు చేశారు. బీసీ సంఘాలు సమావేశమైన జంతర్ మంతర్ కు కూతవేటు దూరంలోనే మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఉన్న సమావేశానికి రాలేదని.. ఇది బీసీలను అవమానించడ మేనన్నారు.

తెలంగాణ ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన పార్టీకి ఇక్కడి ప్రజల ఆకాంక్షలు, మనోభావాలతో పని లేదా అని ప్రశ్నిం చారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న ఏ ఒక్క దమనకాండపై రాహుల్ గాంధీ ఇప్పటివరకు నోరు విప్పలేదన్నారు. లగచర్ల రైతుల మీద, బంజారా మహిళలపై సర్కారు అర్ధరాత్రి కరెంట్ తీసి అఘాయిత్యాలకు పాల్పడినా మాట్లాడలేదన్నారు. మూసి ప్రాజెక్టు పేరిట పేద ప్రజల ఇళ్లను కూలగొట్టినా స్పందించలేదని గుర్తు చేశారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝులిపించినా రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకునే ప్రధాన ప్రతిపక్ష నేత ఎందుకు ఖండించలేదో చెప్పాలన్నారు. ఇప్పుడు ఢిల్లీ వేదికగా మా బీసీ బిడ్డల మీటింగ్‌కు రాకుండా అవమానించారని.. రాహుల్ గాంధీకి తెలంగాణతో పేగుబంధం లేదు.. ఉన్నది ఎన్నికల బంధం మాత్రమేనని తాము చెప్పేది మరోసారి రూఢీ అయ్యిందన్నారు. ఎప్పటికైనా తెలంగాణ కు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని స్పష్టం అయ్యిందన్నారు.

### మై హోం పైకి బుల్డోజర్లు పంపే దమ్ముందా?

మై హోం గ్రూప్‌నకు బీఆర్ఎస్ హయాంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములు అప్పగించారనే ఆరోపణ మిలీనియం జోక్ అని ఎమ్మెల్సీ కవిత అభివర్ణించారు. కాంగ్రెస్ నేతలు చేస్తోన్న ఆరోపణలు నిజమే అనుకుంటే మై హోం గ్రూప్ పైకి బుల్డోజర్లు పంపే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. మై హోం గ్రూప్ చైర్మన్ బీజేపీతో ఉన్నారని.. ఆయన ప్రధాని పక్కన కూర్చుం టారని.. అలాంటి పెద్ద వ్యక్తి మీదికి హైడ్రా బుల్డోజర్లు పంపాలని చాలెంజ్ చేశారు.

పేదల ఇండ్లపైకి, మూగజీవాలపైకి పంపే బుల్డోజర్లు పెద్దలపైకి ఎందుకు పంపడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములు ప్రైవేటు వ్యక్తుల చేతు ల్లోకి వెళ్లకుండా కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారని గుర్తు చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని, ఆయన దుశ్చర్య వల్ల హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించి సర్కారును నడపాలని నిర్ణయించారని అన్నారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను మరోచోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని, అదే 397 ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు.

పర్యావరణం, ప్రకృతి కోణంలోనూ ప్రభుత్వం ఆలోచించా లన్నారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు చేస్తే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని సూచించారు.

# సల్మాన్‌ఖాన్ సరే..రేవంత్‌కు ఏ శిక్షవేస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విధ్వంసం, పర్యావరణనాశనంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దాసోజు శ్రావణ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినియంతృత్వ ధోరణితో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, ప్రజా స్వామ్య స్ఫూర్తిని మసకబారుస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియాలకు అను కూలంగా నిర్ణయాలు తీసుకుంటూ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు.

తెలంగాణలో విద్యా సంస్కరణలను నిరోధిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును సర్వనాశనం చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చర్యలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల విలువైన భూమిని అక్రమంగా కబ్జా చేసి, దానిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతికి అప్పగించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇది ఒక విద్యా సంస్థపై జరిగిన అన్యాయమే కాకుండా, దేశ భవిష్యత్తుకు తూట్లు పొడిచే ప్రయ త్నమని పేర్కొన్నారు. ఈ భూమిని రక్షించేందుకు యూనివర్సిటీ యాజమాన్యం గతంలో సుదీర్ఘ న్యాయ పోరాటం చేసినప్పటికీ, ప్రభుత్వం తాజాగా ఈ భూములను కబ్జా చేయడానికి మరో కుట్ర మొదలుపెట్టిందని వివరించారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు సంబం ధించి, గతంలో సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ, ఆ భూములను తాకట్టు పెట్టి రూ. 20 వేల కోట్ల రుణాన్ని తీసుకోవడం పూర్తిగా అనైతికమని, ఇది విద్యా వ్యవస్థను ధ్వంసం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలో భాగమని దాసోజు శ్రావణ్ అన్నారు.

### పర్యావరణ నాశనం.. నెమళ్ల ఊపిరి తీసేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ఈ భూముల విషయంలో రాజకీయ స్వార్థంతో ప్రభుత్వం వ్యవహ రిస్తూ, ప్రాంతంలోని పర్యావరణాన్ని సైతం పూర్తిగా నాశనం చేస్తోంది. ఈ ప్రదేశంలో సహజసిద్ధంగా నివసించే భారత జాతీయ పక్షి నెమళ్ళు, ఇతర వన్యప్రాణులు ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. ఒక జింకను వేటాడినందుకు బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఐదేళ్ల జైలు శిక్ష అనుభవిస్తే, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విధ్వంసంతో వందలాది నెమళ్ళను, జింకలను హతమారుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలాంటి శిక్ష పడాలి? అని ప్రశ్నించారు.

పరిసరాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, ప్రత్యర్థి శత్రుదేశంపై దాడి చేసినట్లుగా యూనివర్సిటీ భూములపై దాడి చేస్తోందని ఆరోపించారు. నెమళ్ళ కిలకిలరావాలు ఇప్పుడు ప్రభుత్వం వినిపించుకోవాలని, ఈ విధ్వంసాన్ని తక్షణమే అరికట్టా లని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ఎన్నికైన ముఖ్యమంత్రి, ఇప్పుడు రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారి వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తోంది. విద్యార్థులకు, పేదలకు సంబంధించిన భూములను అక్ర మంగా హస్తగతం చేయడం, వాటిని వ్యాపార లావాదేవీలకు మార్చడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని పేర్కొన్నారు.

ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలను కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పట్టించుకోవాలని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై జరుగు తున్న దాడిని అరికట్టాలని కోరారు. "రేవంత్ రెడ్డి రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బ్రతకలేరా?" అని ప్రశ్నిస్తూ, బిఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దీక్షగా పోరాటం చేస్తుందని దాసోజు శ్రావణ్ స్పష్టం చేశారు.

### కేంద్ర విద్యా మంత్రితో భేటీ.. భూముల పరిరక్షణకు హామీ

ఈ సమస్యకు పరిష్కారం కోసం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కలిసినట్లు దాసోజు శ్రావణ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అక్ర మంగా యూనివర్సిటీ భూములను కబ్జా చేయకుండా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు ఈ విషయాన్ని పూర్తి స్థాయిలో పరిశీలిస్తామని, విద్యా సంస్థలకు సంబం ధించిన భూములను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ–ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు– ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు–లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.

అలాగే వెబ్‌సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు–వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధిం చిన ఆదేశాలు జారీ చేసింది.

## చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెట్ట కుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగిం చిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183




## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను విజయవంతం చెయ్యండి : ఆడికే మహేందర్




మైలర్‌దేవ్‌పల్లి 02 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా, బీజేపీ గొర్రెల కాపరుల సెల్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సమ్మేళనం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం 1 గంటకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి లో జరుగుతుంది. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లాలోని కురుమ, బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, రంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకుడు ఆడికే మహేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ సాయుధ పోరాటం మరియు కురుమా ప్రజల అవగాహన పెంచేందుకు కీలకమైనదని, ప్రతీ ఒక్కరూ జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరారు.

## పేదలకు సీఎం సహాయనిధి ఉపయోగకరం

### బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ 25 వేల రూపాయల చెక్కు అందజేత : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్‌దేవ్‌పల్లి 02 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా ఉంటున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఆర్జీకే లక్ష్మీగూడలో నివసించే అగు మామిడి ఎల్లయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం



రిలీఫ్ ఫండ్) ద్వారా 25వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుచరులు బాధితుల ఇంటి కెళ్ళి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా, అగు మామిడి ఎల్లయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో సహాయం చేస్తుందని, ఈ నిధి ద్వారా అనేక మందికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ సహాయం వలన పేద ప్రజలు వైద్యం, ఇతర అత్యవసర అవసరాలను తీర్చుకోగలు గుతున్నారని ఆయన చెప్పారు. ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇలాంటి సహాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హామీ ఇచ్చారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తులను డిపిఓ స్వాతి స్వీకరణ

మైలర్‌దేవ్‌పల్లి, 02 ఏప్రిల్ (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్‌లోని రాజేంద్రనగర్ వార్డులో రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించిన ఒక ముఖ్యమైన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో, డిపిఓ స్వాతి యువత నుండి దరఖాస్తులను స్వీకరించారు. డిపిఓ స్వాతి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాజీవ్ యువ వికాస్ పథకం యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందించి, వారి




ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది" అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా యువతకు కొత్త అవకాశాలు, వ్యాపార లక్ష్యాలు సాధించేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. ఈ నెల 14వ తేదీవరకు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తులను స్వీకరించడం కొనసాగుతుందని డిపిఓ స్వాతి వెల్లడించారు.

## పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల రూరల్,02 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల




వీరేశం తెలిపారు, బుధవారం రోజున చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్ని లబ్దిదారులకు సన్న బియ్యం ని పంపిణీ చేయడం జరిగింది.

# నీటి సంరక్షణ మన అందరి భాధ్యత

### నీటిని వృధా చేయవద్దు : యమ్. అశోక్. అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ

చందానగర్., ఏప్రిల్ 02(వార్త వేదిక సూర్య): వరల్డ్ వాటర్ డే సందర్భంగా హుడా ఫేస్ 1 & ఫేస్ 2 వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుడా కాలనీలో పార్కులో వర్షపు నీటిని ఆదా చేద్దాం.జలమే జీవం అనే నినాదంతో అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ నీరు చాలా విలువైనది వృధాకాకుండా కాపాడుకుందాం .. భావి తరాలకు నీటిని అందిద్దాము.. హుడాపార్కులో జలా సంరక్షణ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది నీరు సమస్త ప్రాణకోటికి జీవన ధారం. వార్షపు నీటిని ఒడిసి పట్టి ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకించాలి.అప్పుడే భూగర్భ జలం సమృద్ధిగా మనకు లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమానికి దశరథ రామయ్య మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది మాట్లాడుతూ నీరు సమస్త జీవకోటికి ప్రాణాధారం నీటిని వృధా చేయకూడదు అవకాశం ను బట్టి ప్రతి ఒకరు నీటి సంరక్షణ,నీటి ప్రాముఖ్యత గురించి కార్య క్రమాలు చేయాలని విజ్ఞప్తి చేశారు



జలమే జీవం నీటిని అదా చేదాం. అనే.బ్రోచరను కరపత్రాలు వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు పార్కులో వాకింగ్ చేసే వారికీ




అందచేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో అభ్యుదయ సంస్థ కో ఆర్డినేటర్ టీ మ్. విశ్వ నాథ్ చారీ. సూర్య తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియు భూముల వేలాన్ని ఆపాలి

### నల్లగొండలో సిపిఎం నిరసన : అక్రమ కేసులు ఎత్తివేయాలి: సిపిఎం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 2(వార్తా వేదిక సూర్య): హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం అన్నారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం సుభాష్ విగ్రహం దగ్గర ప్లే కార్డులు, నల్లరిబ్బన్ లతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టింది. విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఉన్నట్టుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడం మొదలుపెట్టారు. ఇది సరైందికాదని ప్రశ్నించిన విద్యార్థులను 60 మందిని అమ్మాయిలతో సహా అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయ్‌దుర్గ్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారు. పోలీసుల దాడిలో ఒక విద్యార్థి తల పగిలింది. అమ్మాయిల బట్టలు చింపారు. రక్తాలు కారే విధంగా గీరారు. పైగా



మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో వాంగ్మూలం ఇవ్వాలని చెప్పడం అభ్యంతరకరం. అప్రజాస్వామికం. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం మంగళవారం యూనివర్సిటీ గేటు దగ్గర ధర్నాకు పిలుపుగా సిపిఎం నాయకుల ఇండ్ల మీదికి అర్ధరాత్రి వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజా పోరాటాలను గౌరవిస్తామని,ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా నల్లగొండలో చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే. 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణం విడుదల చేయాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ, మండల కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి, పోలే సత్యనారాయణ, గాదె నరసింహ, బొల్లు రవీందర్, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, సలివొజు సైదాచారి, కందుల అశోక్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, కడతాల భూపాల్, బాణాల పరిపూర్ణ చారి, ఆంజనేయులు, పల్లె నగేష్ , కునుకుంట్ల ఉమారాణి ,ఆవుల గిరి, శివ జనార్ధన్ సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## కతాలగూడెంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 2(వార్తా వేదిక సూర్య): బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మిక హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాడాలని, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు తండు సైదులు గౌడ్



,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు పిలుపునిచ్చారు.బుధవారం 11వ వార్డు కతాల గూడెం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 16వ శతాబ్దంలోని బహుజనులందరినీ కలుపుకొని గోల్కొండ ను ఏలిన చరిత్ర పాపన్నది అని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న బడుగు బలహీన వర్గాల, చేతివృత్తిదారుల హక్కులకు నష్టం కలిగిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న సేఫ్టీ కిట్లు నామమాత్రంగా ఊరుకో కోడి ఇంటికో ఈక అన్న చందంగా అక్కడ ఒకటి అక్కడ ఒకటి ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. కతాల్ గూడలో కల్లు గీసే కార్మికులకు ఇంతవరకు ఒక్కటి సేఫ్టీ కిట్టు కూడా రాలేదని అన్నారు. కల్లుగీసే కార్మికులకు ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి, ఈత వనాలు పెంచాలని, కల్లుకు ప్రత్యామ్నాయ మార్కెట్ సౌకర్యం కల్పించి కల్లుగీత కార్మికులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలకూ రి సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు పజ్జూరి ప్రదీప్ గౌడ్ కోశాధికారి దండంపల్లి



అనిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య, వార్డు గౌడ సంఘం నాయకులు, కల్లు గీత కార్మికులు పజ్జూరి అంజయ్య దండెంపల్లి మారయ్య,యాదయ్య, పజ్జూరి పరమేష్, పనస చంద్రయ్య, పజ్జూరి అశోక్ గౌడ్, కార్తీక్, పనస దేవేందర్, పాలకూరి శ్రీహరి, పజ్జూరి సత్యనారాయణ ,పల్లె నగేష్, పాలకూరి చిరంజీవి, మాధగోని యాదగిరి ,చేవుగోని వెంకన్న, పామనగుండ్ల రాజు, దండెంపల్లి నరసింహ, లక్ష్మణ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు

### మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 2(వార్త వేదిక సూర్య): కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని కొండమల్లేపల్లి బస్ స్టాండ్ మరియు అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండు చలివేంద్ర కేంద్రాలను బుధవారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసి చలివేంద్ర కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించరు.బస్ స్టాండ్ వద్దనున్న చలివేంద్ర కేంద్రాన్ని DM రమేష్ బాబు






ప్రారంభించారు.అనంతరం దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూసామాన్య ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లెపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, ఏరుకొండ రాము, ఇస్లావత్ సురేష్ నాయక్,కందుల వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### - పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్..

పెద్ద శంకరంపేట(వార్తా వేదిక సూర్య) ఏప్రిల్ 2 ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ తెలిపారు. బుధవారం పెద్ద శంకరంపేట బస్టాండ్ ప్రాంగణంలో ప్రజలకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెట్టింగ్ యాప్స్‌కు బానిసలు అయ్యి ప్రజలు మోసపోవద్దని ముఖ్యంగా యువత ఐపీఎల్‌లో బెట్టింగ్‌లు పెట్టి మోసపోయి డబ్బులు కోల్పోతున్నారని అన్నారు.. గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని పాస్వర్డ్‌ను ఎవరికి షేర్ చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## దేవరకొండలో సన్నబియ్యం పంపిణీ

దేవరకొండ, ఏప్రిల్ 2(వార్తా వేదిక సూర్య) ప్రభుత్వం తీసుకుంటున్న ఈ సంక్షేమ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రతి అర్హుడు దీని ప్రయోజనం పొందాలని కోరుకుం



టున్నాం.. 03.04.2025. గురువారం రోజున ఉదయం 11 .00 గంటలకు డిండి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం పటిస్నాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు చన్నంపేట మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం ఒకటి ముప్పై గంటలకు నేడు మండలం చెంచు కాలనీ (పలుగోతండాలు)లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు 30 గంటలకు దేవరకొండ మండలం 11వ వార్డు రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై ఉద్యమిద్దాం..

**- బావుండ్లపల్లి బాలరాజు జిల్లా ఉపాధ్యక్షులు**



**రామన్నపేట, ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య):**
ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి.భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాండ్ల పెల్లి బాలరాజు మండల అధ్యక్షుడుఎర్ర రవీందర్ అన్నారు.

బుధవారం స్థానిక సుభాష్ సెంటర్ వద్ద.జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాపన్న గురించి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరఫున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు.

ఆధాని,అంబానీ లాంటి కొద్ది మంది ధనవంతుల చేతుల్లో సంపద పోగు పడుతుందని అందుకు కేంద్ర BJP ప్రభుత్వం పూర్తిగావారికి ఊడిగం చేస్తుందన్నారు. పేదల సంఖ్య పెరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సర్వాయి పాపన్న, కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కునూరు మల్లేశం మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్, గుణగంటి మల్లేశం, గంగపురం వెంకటయ్య ,భూపతి నరసింహ, పల్లె మల్లేశం బావండ్ల పల్లి సత్యం, అంతటి మల్లేశం,కొండ శేఖర్, చెరుకు నరసింహ గంగాపురం శంకరయ్య, గోపగోని గోపాల్, బాలగోని సత్తయ్య, కూనూరు మల్లేష్, చిన్న కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం భూముల ఆక్రమణ విరమించుకోవాలి : సిపిఎం



**వలిగొండ ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ఆక్రమణలో విద్యార్థి సంఘ నాయకులను, సిపిఎం పార్టీ ప్రజా సంఘాల నాయకులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని నిర సిస్తూ బుధవారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూముల అక్రమ వేలం వేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని, అదేవిధంగా యూనివర్సిటీకి చెందిన 1500 ఎకరాల భూమిని వెంటనే యూనివర్సిటీకి రిజిస్ట్రేషన్ చేయాలని యూనివర్సిటీ భూముల రక్షణకై పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులపై, రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తువేయాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకుల రాజకీయ లబ్ధి కోసం కాకుండా బాధ్యతాయుతంగా యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి చెందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల గణపతి రెడ్డి,కందడి సత్తిరెడ్డి, కల్యూరి రామచందర్, దుబ్బ లింగం, గర్దాసు నరసింహ, చేగూరి నరసింహ, రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, ద్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, మాడుగుల వెంకటేశం, మైసొళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2(వార్త వేదిక సూర్య):**
పొదుపు పథకం (త్రిఫ్ట్ )లో చేనేత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భూదాన్ పోచంపల్లి లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం సమీపమున చేనేత అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నాయ కులు కార్మికులు ధర్నా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్ మాట్లాడుతూ జియో టాగ్ కలిగిన కార్మికులందరికీ త్రిఫ్ట్ పథకంలో వీవర్స్ అనుబంధ కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. అధికారులు విచారణ చేసిన ఇండ్లలో ఒకరి పేరు ఉండి మరొకరు పేరు లేదని అన్నారు. మగ్గం ఉండి జియో ట్యాగ్ లేని కార్మికులను గుర్తించి వారికి జియో ట్యాగ్ నెంబర్ ఇచ్చి పొదుపు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు . అధికారులు విచారణ చేసిన ఇండ్లలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు . అర్హులైన చేనేత కార్మికులకు పూర్తి న్యాయం జరిగిన తర్వాత ఆర్ డి – 1, ఆర్ డి –2 ఫారం లు బ్యాంకులకు పంపాలని కోరారు. అర్హులైన జాబితాను నోటీస్ బోర్డ్ పై ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యను పరిష్కరించని యెడల ఈ నెల 4నని రవదిక దీక్ష కొనసాగిస్తామని హెచ్చరించారు.

అనంతరం జిల్లా చేనేత జోలి శాఖ డి ఓ రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన చేనేత కార్మికులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు . దీంతో నాయకులు దీక్షను విరమించారు . ఈ కార్యక్రమంలో చేనేత అఖిలపక్ష కమిటీ నాయకులు కర్నాటి పురుషోత్తం, చిక్క కృష్ణ , కోడే బాల నరసింహ, గంజి బసవలింగం , మిరియాల కృష్ణమూర్తి , మంగళపల్లి శ్రీహరి, భారత భూషణం, గుండు ప్రవీణ్ ,సీత కృష్ణ, ఏషాల మురళి, బింగి భాస్కర్, ఆటిపాముల మహేందర్ , ఈపూరి విష్ణు , ముసునూరు రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**వలిగొండ ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య):**
మండలకేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ పాపన్న తొలి బహుజన వీరుడు అని, ఆయన బడుగు బలహీనవర్గాల వారికి ఎంతో సేవ చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండూరు అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గౌడ్, కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, బందారపు లింగస్వామి గౌడ్, మారగోని నరసింహ గౌడ్, బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, కొండూరు భాస్కర్ గౌడ్, బత్తిని నరసింహ గౌడ్, కాసుల వెంకన్న గౌడ్, కొండూరు వెంకటేశం గౌడ్, పబ్బు మల్లయ్య గౌడ్ , పబ్బు లక్ష్మయ్య గౌడ్, పాలకూర వెంకటేశం గౌడ్, కొండూరు సాయి గౌడ్, మారగోని సత్యనారాయణ గౌడ్, పంజాల రమేష్ గౌడ్, బత్తిని శంకరయ్య గౌడ్, మారగోని బిక్షపతి గౌడ్, బత్తిని నరసింహ గౌడ్, కొండూరు సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి

**అనాజిపురంలో భా.జ.పా ఆధ్వర్యంలో అనాజిపురంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**

**మోత్కూరు ఏప్రిల్ 02 (వార్తవేదిక సూర్య):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూములను ప్రభుత్వం అమ్మకాన్ని నిరసిస్తూ భా.జ.పా మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు మండలంలోని అనాజిపురం చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భాజపా సూర్యాపేట అధ్యక్షుడు జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ఆ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కడియం రామ చంద్రయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీతో పాటు ప్రభుత్వ ఆస్తులను పరిరక్షణను కాపాడుతామని కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి నేడు ప్రభుత్వ వాసులను అమ్మటానికి తాకట్టు పెట్టిందని అన్నారు. ఈ భూములు అమ్మకాలు వేలం వద్దంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాటి చాట్ చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తమ పాల్గొన్న నాయకులను అరెస్టు చేసిందని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నామని అహంకారంతో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. సంక్షేమ పథకాలలో పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూములను అమ్మకాన్ని నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బూర మధుసూదన్ గౌడ్, భా.జ.పా మండల అధ్యక్షుడు గూదే మధుసూదన్ యాదవ్, నియోజవర్గ కోకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము, తిరుమలగిరి, శాలిగౌరారం మండలాల అధ్యక్షులు కరుణాకర్, తొండ వినోద్, మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, కడమంచి సైదులు, నల్ల పోగుల వెంకన్న, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంపెల్లి గణేష్, నాయకులు నాయిని ఉపేందర్ తెల్లాల బాల నర్సయ్య, గుణగంటి ఎలేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.










# పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**గట్టుప్పల. ఏప్రిల్ 2 వార్త వేదిక సూర్య:**
గట్టుప్పల మండల కేంద్రంలో పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రన్నీ మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఎస్సై వెంకట్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రయాణికుల కోసం చలివేంద్రం ఏర్పాటు అభినందనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, ఇడం శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్, తిరందాసు రాములు, చెరుపల్లి సత్తయ్య, మాధగాని సత్తయ్య ,గంజి కృష్ణయ్య , కర్నాటి వెంకటేశం, నారని జగన్, ఏలే శివశంకర్ , అందే రాము , పున్న చంద్రశేఖర్ , తిరందాసు ఆనంద్ ,చిలుకూరి అంజయ్య , దోర్నాల అమరేందర్ , పిప్పు రాంబాబు ,కర్నాటి శ్రీనివాస్ , , చెరుపల్లి నగేష్, పున్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2(వార్తా వేదిక సూర్య):**
మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన అమృతం సుదర్శన్ బ్రెయిన్ స్ట్రోక్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య చికిత్స నిమిత్తం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి 1,20,000 రూపాయలు మంజూరయ్యాయి . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జిల్లా నాయకుడు మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ బుధవారం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకల సంతోష్ యాదవ్, పాల్గొన్నారు.



# ఏఐవైఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

**వలిగొండ ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య):**
మండలకేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాలులో బుధవారం ఏఐవైఎఫ్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటి ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా మారోజు నర్సింహా చారి, కార్యదర్శిగా సుద్దాల సాయి కుమార్, ఉపాధ్యక్షునిగా కూరెళ్ల దేవేందర్, సహాయ కార్యదర్శిగా గుండెగాని నాగరాజు, కోశాధికారిగా మేడి దేవేందర్ మరో కొంత మంది సభ్యు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సలిగంజి కృష్ణ కుమార్, బాలగోని రాజు, కందుకూరి వినయ్, సలిగంజి ప్రదీప్, మెట్టు లక్ష్మీనారాయణ, సంఘీ కృష్ణ, నార్కట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 02/04/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 16,69,207/-**

**శ్రీ స్వామి వారికి 800 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 40,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,17,200/- |
| కైంకర్యములు | - | 2,501/- |
| సుప్రభాతం. | - | 10,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,09,500/- |
| వ్రతాలు | - | 90,400/- |
| వాహన పూజలు | - | 5,200/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 19,000/- |
| పాతగుట్ట | - | 16,880/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,81500/- |
| యాదఋషి నిలయం | - | 41,002/- |
| సువర్ణ పుష్పార్చన | - | 45,548/- |
| శివాలయం | - | 4,300/- |
| శాశ్వత పూజలు. | - | 1,25,000/- |
| పుష్కరణి | - | 800/- |
| ప్రసాదవిక్రయం | - | 5,81,560/- |
| లాకర్స్ | - | 260/- |
| అన్నదానం | - | 1,11,024/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 17,032/- |
| ఇతరములు | - | Nill |








## మల్లమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం అనాజీపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాతంగి మల్లమ్మ . బుధవారం అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతదేహానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం నాడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/రూ.. ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పేలపూడి సత్యనారాయణ , యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల కార్యదర్శి రాచకొండ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి


**ఆత్మకూర్ యమ్ ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రం లో గల గౌడ సంఘము భవనం లో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సమాజం లో అసమానతలకు వ్యతిరేకంగ పోరాటం చేసి ఆర్ధిక, సామజిక, రాజకీయ సమానత్వంకై ఉద్యమించారు



అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము రాష్ట్రా నాయకులు బిసు చందర్ గౌడ్, గౌడ్ సంఘము పట్టణ అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్,గౌడ సంఘము మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, నాతి రాజు గౌడ్, రంగ స్వామి గౌడ్ గుండెగాని ఐ యిలయ్య గౌడ్, చెరుకు విష్ణు గౌడ్,చెరుకు శ్రీను గౌడ్, రాగటి సత్యనారాయణ గౌడ్,బూడిది శేఖర్ గౌడ్, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

**వలిగొండ ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకందారులు సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ



జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని గోకారం గ్రామంలో గొర్రెల, మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ ప్రభుత్వం గొర్రెల పంపిణీలో లబ్దిదారులకు నేరుగా ఇస్తామన్న నగదు పంపిణి చేయాలని, ముగ జీవాలకు ఉచిత భీమా ఏర్పాటు చేయాలని, గొర్రెలు, మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, గ్రామాలలో విపరీతంగా పెరిగిన వీధికుక్కలు నివారించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నారి వెంకటేష్, నారి రామస్వామి, మందుల యాదయ్య, రావుల ఈశ్వరయ్య, నారి నర్సింహ, బీరప్ప,రమేష్,బాలకృష్ణ,కొమ్ము నరేష్,కొండే నర్సింహ,కొండే చంద్రయ్య, కడగంచి శివయ్య,కొమ్ము యాదయ్య, మందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**గట్టుప్పల, ఏప్రిల్ 2 (వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



గౌడ సంఘం అధ్యక్షుడు బండారు చంద్రయ్య ,యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగోని రాఘవేంద్ర , మాదగాని సత్తయ్య , బీమగాని మల్లేష్ , పెదగొని ముత్యాలు , కర్నాటి సుధాకర్ బీమగాని వెంకటేశం, మాదగాని గోపాల్, పెదగోని నరేందర్, బీమగాని యాదయ్య ,డా. సాయిలు, బీమగాని జంగయ్య, మాదగాని వెంకటేష్, బీమగాని యాదయ్య,పెద్దగోని హనుమంతు, చంద్రశేఖర్, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా
# ఉపాధి హామీ కూలీలకు 800 పెంచాలి

### వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య.

**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాల ధరలను 11 శాతం పెంచడంతో పాటు ఎంపీలు తమ జీతభత్యాలు మూడో వంతులు పెంచుకొని, ఉపాధికూలీలకు కనీస కూలీ 7రూ.. మాత్రమే పెంచడం గ్రామీణ పేదలను మోసం చేయడమే అవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య అన్నారు.
ఆయన మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఉపాధి హామీ పనిప్రదేశంలో కూలీలు ఎదుర్కొంటున్నా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం చంద్రయ్య మాట్లాడుతూ ఎండ,చలి ఉపాధిహామీ కూలీలు పనులు చేస్తున్నారని ...కూలీ రేట్లు తక్కువ, పని ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న నిత్యావసరాల అనుగుణంగా కేరళలోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు చేస్తునట్లుగా రోజు కూలీ 800 రూపాయలకు పెంచాలని ,పనిప్రదేశాలలో కనీస వసతులైన మంచినీరు, టెంటు, మెడికల్



కిట్టు అందుబాటులో ఉంచాలని కోరారు.


ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పిట్టల ముత్తయ్య, అంతటి బక్కులు, పబ్బు అంతయ్య, బోడిగే బుజ్జమ్మ, ముక్కిడి చంద్రకళ, బండి లక్ష్మమ్మ, ఎల్లమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికలలో పనిచేసే న్యాయవాదులను ఎన్నుకోవాలి

### ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు

**రామన్నపేట, ఏప్రిల్ 02 (వార్తావేదిక సూర్య):**
ఏప్రిల్ 4న జరిగే భువనగిరి చౌటుప్పల్ ,ఆలేరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే న్యాయవాదులను ఎన్నుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. రామన్నపేట, యాదగిరి గుట్టలో ఏకగ్రీవం చేసినందుకు ధన్యవాదాలు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా న్యాయవాదుల సమస్యలపై పనిచేసే వారిని ఎన్నుకోవాలని ఆయన కోరారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నుకాబోయే వారు న్యాయవాదులు, వివిధ కోర్టులలో ఉన్నా సమస్యల పైన ఆందోళన చేసి,పని చేసే చిత్తశుద్ధి కలిగిన వారిని ఎన్నుకోవాలని ఆయన కోరారు. న్యాయవాదుల రక్షణ బోర్డు ఏర్పాటు, జిల్లాలోని వివిధ కోట్లలో సొంత భావనాలు లేక క్లైంటు న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వివిధ కోర్టులలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టుల భర్తీకై,2019 తర్వాత కొత్తగా ఎన్రోల్ అయిన న్యాయవాదుల వేల సంఖ్యలో ఉన్నారని వీరికి హెల్త్ కార్డులు ఇప్పటివరకు ఇవ్వలేదు, న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పాటుపడడం లేదని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి



తెలంగాణ బార్ కౌన్సిల్ కు అధిక నిధులు సాధించే దిశగా ఎన్నుకోబడ్డ బార్ అసోసియేషన్ కమిటీలు పనిచేయాలని ఆ విధంగా ఆలోచించి డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురికాకుండా న్యాయవాదుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువా సోమయ్య తడక మోహన్, పాల్వంచ జగతయ్య, బోల్లెపల్లి కుమార్, సీసా శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, ఎండి నేహాల్, తదితరులు పాల్గొన్నారు.





# రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 02(వార్త వేదిక):**
రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవో లతో సమావేశము ఏర్పాటు చేసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయుటకు తగు సూచనలు జారీచేసినారు.

నిరుద్యోగ ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, ఓబిసి, ఈ బీసీ యువ తకు అమలు పరుచబడు రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు గాను ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు14000 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని, హెల్ప్ డిస్క్ ను ఏర్పాటు చేయాలన్నారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకు గాను,



అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫారములను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ జీరాక్స్ కాపీలు తీసి ఉంచాలన్నారు. రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. అలాగే టామ్ టామ్ వేయించాలన్నారు.

అధికారులందరు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని తెలిపారు. మంజూరి అనంతరం లబ్దిదారులకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా శిశు సంక్షేమ అధికారి నరసింహ రావు, ఎస్సి కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, హౌసింగ్ పిడి విజయ సింగ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీరాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనగాం గ్రామంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకం ప్రారంభం

**నారాయణపురం ఏప్రిల్ 02(వార్తా వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి అన్ని పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా చేయడమే అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి



గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందిం చబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య, మంచాల జంగయ్య,గడ్డం పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ జానీ, ఐఎన్టీయుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,ఎర్ర లక్ష్మయ్య,గడ్డం మల్లయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,సీపీఐ కార్యదర్శి కప్పల నర్సింహ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్ నాయకులు బెల్లంకొండ నర్సింహ, బైకని రాజు, తండా శ్రీను డీలర్ కొన్రెడ్డి లక్ష్మయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్ గ్రామంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకం ప్రారంభం

**నారాయణపురం ఏప్రిల్ 02(వార్తా వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన



బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించ బడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజా వుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకుల నాయకులు, రేషన్ షాప్ డీలర్స్ వెనుముల ప్రతాప్ రెడ్డి, దూదల బిక్షపతి, ఎల్లంకి అండాలు, పాశం మారయ్య లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.






## ముగిసిన పదోతరగతి పరీక్షలు

### విద్యార్థులలో ఆనందం

**మోత్కూరు: ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):** పదవ తరగతి పరీక్షలు ముగిశాయి. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షల అనంతరం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థుల సందడి కనిపించింది. సహచర విద్యార్థులతో సెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు. మరికొందరు విద్యార్థులు పరీక్ష ప్యాడ్లు పక్కకు పెట్టేసి సంతోషాలను వ్యక్తం చేస్తూ ఎగిరి గంతేశారు. బాల్య జీవితం మరోసారి రాదంటూ కొంతమంది విద్యార్థులు బాగోద్వానికి గురయ్యారు. అనంతరం వారు లగేజ్ లతో తమ తమ స్వస్థలాలకు వీడ్కోలు పలుకుతూ ప్రయాణమయ్యారు. పరీక్షల ముగింపు సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారులు బస్టాండ్లు. రద్దీగా కనిపించాయి.

## ఆరెంజ్ నేచర్ టీ ఫుడ్‌షాప్ ప్రారంభించిన భా.జ.పా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి

**మోత్కూరు, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య):** ప్రస్తుత కాలంలో కెమికల్ ఫుడ్ కు అలవాటు పడ్డ ప్రజలకు ఇది ఒక మంచి సహజ సిద్ధమైన ఫుడ్డు అని న్యాచురల్ తాడి బెల్లంతో నాచురల్ పాలతో టీ తయారు చేసిన టీ"నే త్రాగాలని భా.జ పా సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి కోరారు. బుధవారం నాడు మోత్కూరులో అంబేద్కర్ చౌరస్తా వద్ద భా.జ.పా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము ఏర్పాటుచేసిన ఆరెంజ్ నేచర్ టీ షాపును ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్



కడియం రామచంద్రయ్య, మాజీ రైల్వే బోర్డు సభ్యులు కొనతం నాగార్జున రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు లింగాల శ్యాంసుందర్ రెడ్డి, సజ్జనం మనోహర్, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బూర మధుసూదన్ గౌడ్, కందుకూరి ప్రకాష్, పొల్కం శివ, గుంటి సతీష్, వనం అంజయ్య, నల్ల పోగుల వెంకన్న, నాయిని ఉపేందర్ ఏషా బోయిన రమణ, రామకృష్ణ బాల నర్సయ్య , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట, ఏప్రిల్ 02(వార్తా వేదిక సూర్య):**
కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన్ని నిలబడుతుందని, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం పేద కుటుంబాలకు ఎంతో పెద్ద ఊరట అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్




జమీరొద్దీన్, మాజీ సర్పంచ్ లు గోదాసు శిరీష పృథ్వీరాజ్, గుత్త నరసింహారెడ్డి, జినుకల ప్రభాకర్, గాదె శోభారాణి, మల్లారెడ్డి, ఎండి రెహాన్, మదూరి జ్యోతి, ఎండి అక్రమ్, బట్టే సంతోష్ కుమార్, కొమ్ము శేఖర్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కుమార్, నల్ల వెంకట్ రెడ్డి, పల్లపు రాములు, పూస బాల నరసింహ, పెద్దగోని వెంకటేశం, కొత్తపల్లి అబ్రహం కుమార్, ఎండి నాసర్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదం మహిళకు త్రీవగాయాలు

**మోత్కూరు ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న ఘటనలో ఒక మహిళ త్రీవ గాయాలు ఆసుపత్రి పాలైంది..వివరాల్లోకి వెళితే మోత్కూరు శ్రీకాంతాచారి (చేరువుకట్ట) చౌరస్తా వద్ద నుండి మోత్కూరు పట్టణానికి చెందిన బీసు సరిత అనే మహిళ నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా వలిగొండ మండలం దుపెల్లి గ్రామానికి ఇద్దరు యువకులు స్కూటీ పై అతి వేగంగా వచ్చి ఆమెను ఢీ కొట్టారు. ఈ ప్రమాదం కాలు విరిగింది. స్కూటీపై ఇద్దరు యువకులకు స్వల్పగాయలయ్యాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు 108 అంబులెన్స్‌లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఈ.ఎం.టి తొంట భాస్కర్ తెలిపారు..సమాచారం అందుకున్న మోత్కూరు సంఘటన స్థలానికి చేసుకొని ప్రమాదానికి కారణమైన స్కూటీ (బైక్ )ను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. అదేవిధంగా బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులను ఆసుపత్రికి పంపించ నట్లు.. ఈ ఘటనపై పోలీసులు.విచారణ చేపట్టారు.



# గ్రామాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించాలి
- మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి
- మాటూరి బాలరాజుగౌడ్ సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్




**మోటకొండూరు(వార్తా వేధిక సూర్య):**
సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ,ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని , మోటకొండూరు మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో మహాధర్నా ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మండల డిప్యూటీ తాహాసిల్దార్ వేములపల్లి జయలక్ష్మి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ మహా ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మోటకొండూరు మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ మండలాల పునర్విభజన వల్ల పాలన వికేంద్రీకరణ జరిగి అభివృద్ధిలో సమతుల్యం వేగవంతమైన మార్పు వస్తుందని ప్రజలు ఆశించారని కానీ చిత్తశుద్ధి లేని పాలకుల వైనం వల్ల ప్రజలు ఆశించిన ఫలితాలు అందకపోవడం పాలకుల వైఫల్యాలు మూలంగా జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, ఇప్పటికే అనేక గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పెండింగ్ సమస్యలు అండర్ డ్రైనేజీ ,సిసి రోడ్లు,మంచినీటి సమస్యలు ,బీటి రోడ్ల సమస్యలు ,లింకు రోడ్ల సమస్యలు ,చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని ,ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు .ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, మరుగుదొడ్లు,వృద్ధాప్య వితంతు పెన్షన్ వెంటనే అందించి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు , మండల కమిటీ సభ్యులు కొల్లూరి సుధాకర్, ఖాళీయా యాదయ్య, బెల్లంకొండ లక్ష్మి, కొల్లూరి రమేష్ ,గంజి సంతోష, ఉండాడి బాల నరసమ్మ ,కొల్లూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన యుద్ధవీరుడి పోరాటం చిరస్మరణీయం

### - జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2(వార్త వేదిక సూర్య):**
బడుగు బలహీనవర్గాల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం మహా యోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు





బలహీన వర్గాల కులాలను ఏకం చేసి భూస్వాముల నుండి శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వసంత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుశ్రేయస్సు కోసమే ప్రభుత్వం కృషి

### దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు : వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కేంద్రంలో ప్రారంభించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
రైతుల కష్టానికి ఫలితంగా ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల షామెల్ అన్నారు. బుధవారం నాడు స్థానిక వ్యవసాయ మార్కెట్లో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన కష్టపడి పండించిన ప్రభుత్వం మద్దతు లభిస్తుందని దళారుచేతుల్లో మోసపోదని సూచించారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర లభించేలా అందుబాటులో అధికారికంగా



ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లు చేశామని ఆయా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మమ్మద్ సమీర్, పన్నాల శ్రీనివాసరెడ్డి, చిత్తలూరి సోమయ్య, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ లక్ష్మీ నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, అడ్డగుడు మండల శాఖ అధ్యక్షులు నిమ్మనగోటి జ్యోజి, అంతటి నర్సయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈ.ఏం.టీ.వేడుకలు

**ఏప్రిల్ 02 మొత్కూరు(వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ మెడికల్ టెక్నీషియల్ ఈ.ఎం.టి డే సెలబ్రేషన్స్ సందర్భంగా 108 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ మహేష్ ఆధ్వర్యంలో మోత్కూరు 108 కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా 108=ఈ.ఎం.టీ. జిల్లా అధ్యక్షులు తొంట భాస్కర్ మాట్లాడుతూ 108 అంబులెన్స్ లో పనిచేసే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పని చేసే ఈ ఎం.టి లు జిల్లాలో ఏక్కడ ప్రమాదం జరిగిన తామే ప్రజలకు ముందుండి ప్రాథమిక వైద్యం అందించి వారు ప్రాణాలు కాపాడమే తమ లక్ష్యమని న్నారు అదేవిధంగా గర్భిణీ స్త్రీలు పురిటి నొప్పులతో బాధపడుతున్న సమయంలో తాము ముందుండి వైద్య సేవలు అందిస్తున్నామని కొన్ని సమయాలలో నార్మల్ ప్రసవాలను చేస్తున్నామని తెలిపారు .. 108 సంస్థ 18 సంవత్సరాలు పూర్తయిందని ఈ 18 సంవత్సరాల ఆపద సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం





ఎంతో సంతృప్తిగా ఉందన్నారు కార్యక్రమంలో ఈ ఎం.టీ.లు విశ్వం, మహేష్,వెంకటేష్, దినేష్, రోజా, శశికిరణ్ పైలెట్లు వెంకటేష్ ,హీరోలాల్ ,చిన్న కుమార్, నరేష్ సమీరుద్దీన్ ,బీరకాయల మహేష్ బాలకృష్ణ , ఎలెందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మోత్కూరు: ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి , తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ, వర్ధంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 4శతాబ్దాల క్రితమే రజాకార్ల, భూస్వాములకు ఎదిరించి పేదల ప్రజలకు కోసం నిరంతరం పోరాటాలు గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. జనగామ జిల్లా ఖిలషాపురం లో నిరుపేద కుటుంబం లో జన్మించిన సర్ధార్ సర్వాయి పాపన్న గోల్కొండ కోట నుంచి వేములకొండ గుట్టు ను కొంతకాలం స్వాదీనం చేసుకొని పరిపాలించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు పట్టూరి అంజయ్య, బీసు యాదగిరి, కురిమిళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## ముత్యం గౌడ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**ఆత్మకూరు (యం)ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):**
మండలం లోని ఉప్పలపహడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి శ్రీ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు ముత్యం గౌడ్ సేవలు బీఆరెస్ పార్టీ మరువదు అన్నారు అదేవిధంగా బీఆరెస్ పార్టీ దాతల నుంచి 167,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## 14వ వార్డులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**చౌటుప్పల్,ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల 14వ వార్డులో షాప్ నెంబర్ 41 చౌక ధరల దుకాణం వద్ద బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ఆద్వర్యంలో వారి చేతుల మీదుగా ప్రారంభించి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉండే ప్రభుత్వం అని అందులో భాగాంగానే సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించింది అని తెలిపారు. ఈ అవకాశాన్ని రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వర్కాల రవి, పబ్బు శ్రీకాంత్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి రూ.15.77 లక్షల విలువైన వైద్య పరికరాలు పంపిణీ

**ప్రజల ఆరోగ్యానికి తమ వంతు సహకారం అందిస్తాం : దివీస్ యాజమాన్యం**

**చౌటుప్పల్,ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం స్థానిక దివిస్ పరిశ్రమ యాజమాన్యం బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు రూ. 15,77,450లు




విలువైన వైద్య పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, ఆరోగ్యం కోసం తమ పరిశ్రమ యాజమాన్యం అవసరమైన సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఆరోగ్య అధికారి డాక్టర్ చిన్నా నాయక్, ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ అలివేలు, డాక్టర్ దేవేందర్, డాక్టర్ సతీష్, నర్సింగ్ సూపరిండెంట్ రజిని, దివీస్ లైజాన్ ఆఫీసర్ బి కిషోర్ కుమార్, బి గోపి, జి వెంకటేశ్వర్లు తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగులాయిల అరాచకాల్ని ఎదురించిన అభినవ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలను బుధవారం చౌటుప్పల్ లో గౌడ యువజన సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనుల కోసం ఆయన నిర్వహించిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, గౌడ





సంఘము అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్, గౌడ సంఘము నాయకులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బొడిగే బాలకృష్ణ, దిండు భాస్కర్ గౌడ్, సందగళ్ల సతీష్, ఉడుగు రమేష్, తొర్పునురి రవి, చెరుకు లింగస్వామి, ఉష్కాగుల నాగరాజు గౌడ్, శేఖర్, చేవగొని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను:**
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సోల్లేటి గోవర్ధనాచారి, యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్. 9848246781
పోలోజు శ్రీనివాసాచారి, చైర్మన్ & ఎడిటర్. 9985389183

## రాజీవ్ యువ వికాసం పథకంపై మీ సేవ కేంద్రాల ఆపరేటర్లతో ఆర్డీవో కృష్ణారెడ్డి సమీక్ష సమావేశం

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పట్టణానికి సంబంధించిన మీ సేవ కేంద్రాల ఆపరేటర్లతో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఎం కృష్ణారెడ్డి గారు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఆన్ లైన్ చేసే విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ ఎం కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈడబ్ల్యుసి సంబంధించిన నిరుద్యోగులకు యువకులకు విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం వాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతిష్టాపకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు తేదీని ఈనెల 14 వరకు పొడిగిస్తూ మరియు ప్రభుత్వం ఆన్ లైన్ విధానంలో అనేక మార్పులను తీసుకురావడం జరిగింది ముఖ్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను నిరుద్యోగులు యువకులు విద్యార్థులుకు క్లుప్తంగా వివరించాలి. ముఖ్యంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఆన్ లైన్ అప్లై చేసుకోవడం కోసం 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ప్రభుత్వం ఏర్పడినప్పుడు మీసేవ ద్వారా కులం సర్టిఫికేట్ తీసుకున్నట్లయితే అట్టి సర్టిఫికెట్ తోనే ఇప్పుడు రాజీవ్ యువ వికాస పథకం అప్లై చేసుకొనుటకు అర్హులు మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లేని




వాళ్లు కూడా ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్కార్డు కలిగి ఉన్నవాళ్లు రేషన్ కార్డు నెంబర్తో రాజీవ్ యువ వికాసం పథకాన్ని అప్లై చేసుకోవడానికి అర్హులన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా గత ఐదు సంవత్సరాల క్రితం ఎస్సీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన వారు ఉన్నవాళ్లు అయితే ప్రభుత్వం రుణం పొందిన రోజు నుండి నేటి వరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయినట్లయితే ఈ రాజీవ్ యువ వికాసం పథకానికి అప్లై చేసుకోవడానికి వాళ్ళు కూడా అర్హులని అన్నారు, ముఖ్యంగా మీ సేవ కేంద్ర కేంద్రాల ఆపరేటర్లు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన అర్జీదారులకు క్లుప్తంగా వివరించాలని లాభార్జన కోసం మీసేవ కేంద్ర ఆపరేటర్లు పనిచేయదు నిరుద్యోగులను యువకులను ఇబ్బందుల గురి చేయొద్దు ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను మీసేవ కేంద్రాలలో ఏర్పాటు చేయాలి అన్నారు.

## ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపు**

**చౌటుప్పల్, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని చౌటుప్పల సిపిఎం మండల మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో హైవే రోడ్డుమీద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కృష్ణారెడ్డి మాట్లాడుతూ అరెస్టులను త్రీవంగా ఖండిస్తున్నామన్నారు హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులను మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి కోరారు .

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యావ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ




అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు.

ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద ఉన్న కేసులను ఉపసంహరించకోవాలని, కృష్ణారెడ్డి డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషాసిపిఎం మండల మున్సిపల్ కార్యదర్శిలు గంగాదేవి సైదులు గోసి కా కరుణాకర్ నాయకులు బండారి నరసింహ చీరక సంజీవరెడ్డి బోయ యాదయ్య పొట్ట శీను ఆకుల ధర్మయ్య కొండే శ్రీశైలం రత్నం శ్రీకాంత్ కొంతం శ్రీనివాస్ రెడ్డి బొడ్డు అంజిరెడ్డి భారత రాజు దశరథ

RTA పాషా చికూరి ఈదయ్య ఎండి జానీ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దిగుళ్ల శీను మండల నాయకులు చింతల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 నుండి 20 వరకు డివైఎఫ్ఐ యువచైతన్య సైకిల్ యాత్ర

**డీసీపీ చేతుల మీదుగా సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ**

**డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు-ఆన్లైన్ బెట్టింగ్ వద్దు మన కుటుంబం ముద్దు**

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక డిసిపి చేతుల మీదుగా సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ




హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు యువత ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దినదిన గండంగా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న యువత పరిస్థితి మాత్రం రాష్ట్రంలో జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వాల నుండి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టడం లేదని వారు అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆర్భాటపు ప్రచారాలు తప్ప ఆచరణలో మాత్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, ఎండి సలీం, నాయకులు నరేష్, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు, కమిషనర్కు వినతి

**చౌటుప్పల్, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల మున్సిపాలిటీలోని 20 వార్డులలో నెలకొన్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బిజెపి




మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో మహిళలు ప్రదర్శన చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమిషనర్ నరసింహారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండు వేసవిని



దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు 20 వార్డులకు సరఫరా చేసి త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని లేదంటే అన్ని వార్డులలోని మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఆలే చిరంజీవి, రామనగోని దీపిక, పాలకూర్ల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కాసుల వెంకటేశం, రాధారపు సత్తయ్య, కడవేరు పాండు, చిలువేరు దుర్గయ్య, కట్ట కృష్ణ, గోషిక పురుషోత్తం, తడక సురేఖ, గోశిక నీరజ, ఉడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, అమృతం దశరథ, బడుగు కృష్ణ,ఉబ్బు ఆంజనేయులు , బుడ్డ సురేష్ ,పాలెం అశోక్, కంచర్ల సరిత,వనం జయశ్రీ, గుజ్జుల సునీత, ఎడ్ల నిర్మల, ఊదరి శారద, భత్తిని విజయలక్ష్మి , బొడ్డు రేణుక, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దండు మల్కాపురంలో చండీయాగం, భక్తులకు అన్నదానం

**చౌటుప్పల్,ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలోని కెసిఆర్ కాలనీలో బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా చండీయాగం చేశారు. కాలనీలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సమాజ శ్రేయస్సు కొరకు వర్షాలు కురవాలని,కాలనీ ప్రజలందరూ కలిసి చండీయాగం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గీర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కెసిఆర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, కార్యదర్శి దర్శన్, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మల్కాపురం మాజీ సర్పంచ్





వెల్వర్తి యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజ్ దేవరపెల్లి గోవర్ధన్ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, అల్మాస్పేట కృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌పై అవగాహన పెంచుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 02(వార్త వేదిక):** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) విధులు, నూతన ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలు, పరిశ్రమలకు ఇచ్చే సర్టిఫికెట్లు మరియు వినియోగదారులకు లభించే ప్రయోజనాలను తెలియజేయడానికి బీఐఎస్ చేపట్టిన అవగాహన కార్యక్రమం లో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులను కలిసి బ్రోచర్లు అందజేయడం జరిగిందని క్యాట్కో రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య, జిల్లా బాధ్యులు కొడారి వెంకటేష్ లు తెలిపారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్), ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం – మార్చి 15 –2025 తర్వాత మార్చి 16 నుండి ఏప్రియల్ 05 వరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికారులను కలిసి "క్వాలిటీ కనెక్ట్ క్యాంపేయిన్7.0" పై అవగాహన కల్పిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల క్లబ్ లో సభ్యులు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు.

## పాటీమట్లలో సన్న బియ్యం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్తవేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమాట్ల గ్రామంలో రేషన్ డీలర్ గోల్యాల లక్ష్మీ సహకారంతో ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు రేషన్ షాప్ లో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, , ఉపాధ్యక్షుడు బండ విజయ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చిరుమర్ది యాదయ్య, గుండా రాములు, చల్ల యాదయ్య బండ నర్సిరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వేబ్రిడ్జి కాంటాలను దోపిడీ చేస్తున్న వ్యాపారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రైవేట్ కాంటాలు పెట్టి దోపిడీ చేసే వ్యాపారులపై ఎమ్మెల్యే మందుల సామేల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం నాడు వ్యవసాయ మార్కెట్ యార్డు లో అధికారులతో సమీక్ష




సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మోత్కూరు మండలంలో 11 పైగా ప్రైవేట్ కాంటాలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు విషయంలో అక్రమాలు జరుగుతున్నయని తన దృష్టికి వచ్చిందని వ్యవసాయ అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

### తుంగతురి శాసన సభ్యులు మందుల సామేల్

**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్త బెదిక సూర్య):**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసిన బహుజన బిడ్డ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని తుంగతురి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం నాడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్, 315వ, వర్ధంతి సందర్భంగా మోత్కూరు లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ 1650 వ, శతాబ్దంలో నిరుపేద కుటుబంలో జన్మించిన ఆయన తన చిన్నతనం నుంచే



ఉద్యమాల అలవార్చుకొని నాటి రోజుల్లో రాజకార్లను, ఎదిరించిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మాజీ సర్పంచులు సుధగాని పాండు, తండు సత్తయ్య, కారుపోతుల శ్రీనివాస్, అన్నెపు క్రిష్టయ్య, మెరుగు, యాదగిరి, మోరిగాల, రాజయ్య, బీసు యాఫగిరి ,గొడిశాల శ్రీనివాస్ గౌడ్, మొరిగాల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 4న జిల్లా కేంద్రంలో చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

**వలిగొండ ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య):**
ఈ నెల 4వ తేదీన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యాలయం నుండి తెలంగాణ ఉద్యమకారుల పోరం చైతన్య యాత్ర మొదలై జిల్లాలోని బీబీనగర్, భువనగిరి, ఆలేరు మీదుగా జనగామ జిల్లాకు వెళ్ళు చైతన్య యాత్రలో తెలంగాణ ఉద్యమకారులంతా పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2 వరకు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైతన్య యాత్రలో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమ కళాకారులు, తెలంగాణ ఉద్యమ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా



అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య, గౌరవాధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కదిరేని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లాస్టిక్‌పైన అవగాహన సదస్సు

### - కొండూరు సత్తయ్య ప్రాజెక్టు అధికారి

**మోత్కూరు, ఏప్రిల్ 02(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల పరిధిలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొండూరు సత్తయ్య ప్రాజెక్ట్ అధికారి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లాస్టిక్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

జూలై 1, 2022 నుంచి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమల్లోకి వచ్చిందని ప్రతిరోజు మనం నిత్యం వాడే జీవితంలో 19 రకాల ప్లాస్టిక్ వస్తువులను మన జీవన విధానంలో నిత్యం ఉపయోగించడం వలన అందులో కాడ్మియం సీసం ఫ్యూర్ న్



డయాక్సిన్ లాంటి విష పదార్థాలు ఉండటం వలన మన శరీరంలోకి వెళ్లి మనకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు క్యాన్సర్ లాంటి వ్యాధులకు వచ్చే అవకాశం ఉందన్నారు. మనం బట్ట నారతో చేసిన సంచులను మాత్రమే వాడాలని వాటర్ ప్లాస్టిక్ ది కాకుండా స్టీలు బాటిల్ కాపర్ బాటిల్ వాడాలని గాజులాంటి పాత్రలు వాడాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా వారి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ఎవరి ఆరోగ్యం వారి చేతిలో ఉంది అని సమాజాన్ని మేల్కొల్పే అవగాహన ఒక విద్యార్థులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీల "పోరుగర్జన" ఢిల్లీ జంతర్ మంతర్‌లో బీసీల ఉద్యమ ప్రభంజనం, కుల జనగణనపై అలుపెరగని పోరాటం

### బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

**నారాయణపురం ఏప్రిల్ 02(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ బీసీ సంఘాల ఆధ్వర్యంలో జాజుల శీనన్న నాయకత్వంలో ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్యా,ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో తీర్మానం చేసి ఆమోదించి కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వ తీర్మానం ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడతు కేంద్ర



ప్రభుత్వం 2025లో దేశవ్యాప్తంగా జనగణనతో పాటే OBC కులగణన నిర్వహించి, వెనుకబడిన తరగతులకు చెందిన OBCల జనాభా దామాషా మేరకు విద్యా,ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ రంగాల్లో సమానవాటా ఇవ్వాలి చట్టసభలలో రిజర్వేషన్‌లు కల్పించాలి... బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్, లక్ష్మణ్ యాదవ్ , బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం వీరమళ్ళ కార్తిక్ గౌడ్ , బండి గారి వెంకటేష్, అంతటి రాజు, అనిల్, మధు, సాయి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం కోసం కులము, ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తుదారులు ఇబ్బంది పడొద్దు

### - తహసిల్దార్ దేశ్య నాయక్

**తుర్కపల్లి, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య):**
కులము ఆదాయము సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఇబ్బంది పడొద్దని తహసిల్దార్ దేశ్య నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం కులము, ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తుదారులు ఇబ్బంది పడొద్దని అన్నారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రాలు సరిపోతాయని అన్నారు. ఈ సంవత్సరం కొత్తది అవసరం లేదని అన్నారు.

రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయ ధ్రువీకరణ పత్రం ప్రస్తుత సంవత్సరం అవసరం లేదని అన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ కలెక్టర్ ఆదేశానుసారం కులము, ఆదాయము, నివాస ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు




తెలిపారు అన్ని గ్రామాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు రేషన్ డీలర్లు సన్న బియ్యం మాత్రమే అమ్మాలని ,గతంలో మిగిలిన దొడ్డు బియ్యం అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ ఐ జహంగీర్, అన్ని గ్రామాల కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 02(వార్త వేదిక):** పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ అని నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథాకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డులలతోపాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయక పోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యూత్, యువజన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు .






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**